439) లలిత

ప॥ వీధిలోన నదేకదే విష్ణు పదము । ఆదెసనే పాయకుండు నాదిమూలము ॥

చ॥ చూచేటిచూపులకు సూటియైనమొదలేదో । యేచి వినుకలిమర్మ మెందు దాకీనో ।
వాచవిచవులు చూచేవంటశాలచోటేదో । ఆచాయనే వుండు నాదిమూలము ॥

చ॥ పూపతలపోతలకు పుట్టినయి ల్లది యేదో । పైపై నూర్పులు నిలుపగ జోటేదో ।
మాపులు నిద్రించువేళ మర్చేటిచోటేదో । ఆపొరుగుననే వుండు నాదిమూలము ॥

చ॥ నేరిచినవిద్యలెల్లా నించి దాచేచోటేదో । కోరనియానందముకొన యేదో ।
అరయ శ్రీవేంకటేశు డాడనే పాయక వుండు । ఆరితేర నాత డీత డాదిమూలము ॥